క్లుప్తంగా

బీసీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల డీగ్రీ బాలుర కళాశాలలో ప్రవేశాలకు ఈ నెల 9వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రత్యేక అధికారి బురాన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంపీసీ), బీకామ్(సీఏ), బీకామ్(జనరల్), బీఏ(హెచ్‌పీఎస్)కోర్సులలో ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 9 వ తారీకు వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నంబర్లు 9059490623, 8328498711 లను సంప్రదించాలన్నారు.

డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్ డ్రైవ్ ద్వారా డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్ మిల్టన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరుటకు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ద్వారా చివరి ప్రవేశ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడ అడ్మిషన్ పొందని వారు, రిజిస్టర్ చేసుకోని వారు, కళాశాల మారాలనుకునే అందరికీ అవకాశం కలదని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి సందేహాలు సాంకేతిక సమస్యలు ఉన్న హెల్ప్ లైన్‌ను సంప్రదించగలరని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

దుమ్ముగూడెం: గోదావరికి వచ్చే వరదల పట్ల మండల అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఈదయ్య, తహసీల్దార్ అశోక్‌కుమార్‌లు సూచించారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరదల సమయంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, ముంపు ప్రాంతాల ప్రజల తరలింపు, పునరావాసకేంద్రాల దగ్గర ఏర్పాట్లు వంటి వాటి పట్ల అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పాటు గణేష్,ఎంపీఓ బద్ది రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ రాజ్‌సుహాస్, ఆర్ఐలు లక్ష్మయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండపాలకు ఉచిత విద్యుత్

దుమ్ముగూడెం: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే పందిళ్ల వద్ద ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని ఏఈ మోహన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు దుమ్ముగూడెం విద్యుత్‌శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలు, లోడ్ నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాలు ఏర్పాటు చేసే గ్రామాల పరిధిలోని లైన్ మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్‌లను సంప్రదించి, పరికరాలను వైరింగ్ తనిఖీ చేయించి విద్యుత్ స్తంభం మీద కనెక్షన్ తీసుకోవాలని తెలిపారు. మీ సొంతంగా విద్యుత్ తీగలను లైన్ మధ్యలో తగిలించి ప్రమాదాలకు గురి కాకుండా విద్యుత్‌శాఖవారి నిబంధలను పాటించాలని పేర్కొన్నారు. అలాగే పర్ణశాల ఉపకేంద్రంలోని 3.15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 5 ఎంవీఏ అమర్చనున్నారు. దీనిలో భాగంగా గురువారం రోజున స్వల్ప విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతాయని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఇంకుడు గుంతలను పూర్తి చేయండి

అశ్వారావుపేటరూరల్: గ్రామ పంచాయతీలోని గ్రామాల వారిగా నిర్దేశించిన ఇంకుడు గుంతల నిర్మాణాల లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఈజీఎస్ అడిషనల్ పీడీ నల్లబోతుల రవి అన్నారు. బుధవారం అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల నిర్మాణాలపై సంబంధిత సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా మునగ పంట సాగుపై గ్రామీణ రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్యంపై కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఎంపీఓ సోయం ప్రసాద్, ఈజీఎస్ ఏపీఓ రామచంద్ర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

తుఫానుతో జాగ్రత్త

దుమ్ముగూడెం: తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం యలమంచి సీతారామయ్య భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య, నాయకులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, సోడి రాంబాబు, మహమ్మద్ బేగ్, కొమరం చంటి, యానబోయిన వెంకట నరసయ్య, సోయం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- నిమజ్జన ఘాట్ సందర్శనలో ఆర్డీఓ


కరకట్ట ప్రాంతంలో ఈఓ శ్రీనివాసరావుకు సూచనలిస్తున్న ఆర్డీఓ దామోదర్‌రావు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గోదావరిలో నిమజ్జనం చేసేందుకు వేల సంఖ్యలో వినాయకుడి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున్న అధికారులు త్వరతగతిన నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు అన్నారు. బుధవారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి నిమజ్జన ఘాట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరతగతిన ర్యాంప్ పనులు పూర్తి చేయాలని, వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కావాల్సిన యంత్రాలను సిద్ధం చేయాలని అన్నారు. విగ్రహాలతో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలూ కల్పించాలని, కరకట్ట చూట్టు ఉన్న డంపింగ్ యార్డుని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ ఈఓ శ్రీనివాసరావుని ఆదేశించారు. వాహనాల దిగబడకుండా అందుకు సంబంధించిన మట్టిని, పీజీని త్వరగా ఏర్పాటు చేసుకోవాలని, భక్తులకు అవగాహన కలిగే విధంగా పట్టణ వ్యాప్తంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

వాహనాల పార్కింగ్‌కు సంబంధించి పోలీస్ శాఖ తగు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, విగ్రహాలను తరలిస్తున్న క్రమంలో పట్టణంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని టౌన్ సీఐ సంజీవరావుకి సూచించారు. వరద ఉధృతి ఇరిగేషన్ శాఖ ముందస్తు సమచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి సమన్వయంతో పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మనోహర్, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, జేఈ వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి తొలి ప్రాధాన్యత


అశ్వారావుపేటరూరల్: ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో వైద్యులు, స్టాఫ్ నర్సుల ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేశామని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిను ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించి, అనంతరం వైద్య సిబ్బందితో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య, విద్య రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నానని, సీహెచ్‌సీలో 11 మంది వైద్యులు, మరో 15 మంది స్టాఫ్ నర్సులను నియమించామని అన్నారు. వారంతా విధుల్లో చేరినట్లు తెలిపారు. త్వరలో సీఎస్ఆర్ ఫండ్‌తో నిర్మిస్తున్న భవనాన్ని మంత్రుల చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అలాగే సీహెచ్‌సీ ఆవరణలో ఆధునిక సౌకర్యాలతో మార్చురీ భవనం మంజూరైందని, కొద్ది రోజుల్లోనే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని తెలిపారు. వంద పడకల ఆస్పత్రికు సంబంధించిన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని, త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు చెప్పారు. వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, ఆళ్ల నాగేశ్వరరావు, మిండా హరి, దివాకర్ పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలలో తనిఖీ

దమ్మపేట: మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా సందర్శించి, తరగతిలో ఉపాధ్యాయుల బోధనను స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, మెరుగైన విద్య, వసతులు కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మెనూ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


జ్వర సర్వేను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చైతన్య

మణుగూరురూరల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చైతన్య సూచించారు. బుధవారం వరద ముంపు ప్రాంతాలైన సుందరయ్యనగర్, ఆదర్శనగర్‌లు, అంబేడ్కర్ సెంటర్‌లోని ఏజీహెచ్‌ఎస్ హాస్టల్‌లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చైతన్య వైద్యాధికారి శివకుమార్‌తో కలిసి వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. ముంపు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి వ్యాధుల పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ వాడల్లో వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఇంటింటి జ్వర సర్వేను పర్యవేక్షించారు. డిప్యూటీ ఆఫీస్ ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, పీహెచ్ఎన్ సత్తెమ్మ, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు స్వరూప, రాంప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీలు ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'సీతారామ' గండి పరిశీలన


గండి పడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చండ్రుగొండ: మండలంలోని మద్దుకూరు శివారులో సీతారామ పాజెక్ట్ కాలువకు గండి పడిన ప్రాంతాన్ని అధికారులు బుధవారం పరిశీలించారు. మండల వ్యవసాయ శాఖాధికారి వినయ్, గిర్దావార్ అక్బర్‌లు గండి పడి వరద ఉధృతికి దెబ్బదిన్న పంట పొలాలను పరిశీలించారు. నీటి ఉధృతికి పోట్రు రాము, పోట్రు అనిల్, పోట్రు పోట్రు రమేష్, పోట్రు వేణు, పోట్రు సరిత, నక్కలపు శ్రీను, గుంటూరు చిట్టిబాబు, పోట్రు వినోద, పోట్రు పుష్పావతిల తోపాటు మరికొంత మంది రైతుల పత్తి, వరిచేలు దెబ్బతిన్నాయి. ఐతే అధికారులు మాత్రం ఐదు ఎకరాల్లో మాత్రమే పంట పాక్షికంగా దెబ్బతిన్నదని తేల్చారు. ఈ సందర్భంగా 'సీతారామ'కాలువ ప్రాకేజ్-7 డీఈ భాస్కర్‌రావు మాట్లాడుతూ .. నిర్మాణ దశలో ఉన్న కాలువలో భారీఎత్తున వరద నీరు చేరిందన్నారు. పెనుప్రమాదం పొంచి ఉండడంతో చిన్నపాటి గండి తీయించామని స్పష్టం చేశారు, బాధిత రైతులకు పరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదిన అందిస్తామని ఏఓ నవీన్, గిర్దావార్ అక్బర్ తెలిపారు.

మినహాయింపు ఇవ్వండి

కరకగూడెం: గ్రామ పంచాయతీ ఆర్థిక సంబంధ విధుల నుంచి తమను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ.. మండలంలోని పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో జరిగే రోజువారీ పారిశుద్ధ్య పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ట్రాక్టర్ నిర్వహణ ఇతర ఆర్థిక సంబంధిత పనులకు ఇప్పటి వరకు సొంత డబ్బులు ఖర్చు చేశామని, కాని వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని పేర్కొన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమను ఆర్థిక సంబంధ విధుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ పంచాయతీల కార్యదర్శులు రామకృష్ణ, మారుతీ యాదవ్, వీరన్న, శ్రీజా, విజయ్, రాము పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి


చండ్రుగొండ: మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

చండ్రుగొండ: గణపతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషనల్లో బుధశారం ఉత్సవకమిటీ సభ్యులకు అవగాహన సదుస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఉత్సవాలు కుటుంబాల్లో విషాదం మిగల్చవద్దని అన్నారు. నిమయ నిబంధనల ప్రకారమే విగ్రహాల ప్రతిష్ఠతోపాలు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిసారు. నిబంధనలు ఉల్లఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై గంజి స్వప్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరకగూడెం: వినాయక మండపాల నిర్వాహకులు గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో నిబంధనలు పాటించాలని కరకగూడెం ఎస్సై రాజేందర్ బుధవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. పోలీసుల అనుమతి తీసుకొని మండపాలను ఏర్పాటు చేయాలని, మండపాల వివరాలతో పాటు విగ్రహాల ఎత్తు, ప్రదేశం, నిమజ్జనం వివరాలను వెబ్ సైట్లో నమోదు చేయాలని సూచించారు. మండపాల వద్ద తీసుకోవాలని పలు నిబంధనలను వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

దమ్మపేట: మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఎంఈఓ లక్ష్మి, నాచారం పీజీ హెచ్ఎం జగపతి, పార్కలగండి ఏజీహెచ్ హెచ్ఎం ధర్మ, దమ్మపేట హెచ్ఎం మస్తాన్‌ఆలీ, నాగుపల్లి హెచ్ఎం శ్రీనివాసరావు, మందలపల్లి హెచ్ఎం రామనందం, గండుగలపల్లి జెడ్పీ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఏ వేంకటేశ్వర్లు, నల్లివారిగూడెం ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న నాగాచారిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

సీపీఎం సీనియర్ నాయకుడి మృతి

బూర్గంపాడు: సీపీఎం సీనియర్ నాయకుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బర్ల తిరుపతిరావు(58) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. పాఠశాలల్లో, కళాశాలల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించి జిల్లాస్థాయిలో ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మృతదేహానికి సీపీఎం నాయకులు ఎంబి.నర్సారెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

కోనోకార్పస్ చెట్లు తొలగింపు

భద్రాచలంఅర్బన్: శ్వాస కోశ వ్యాధులకు కారణమవుతున్నాయన్న కారణంగా భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నాటిన కోనోకార్పస్ జాతి మొక్కలను పలు చోట్ల తొలగించారు. గడిచిన వారం పది రోజులుగా పట్టణంలో ఎక్కడేక్కడ ఈ కోనోకార్పస్ చెట్లు ఉన్నాయో గుర్తిస్తూ వాటిని తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణంలో త్వరలోనే ఈ జాతి పూర్తిగా మొక్కలను తొలగించి ఆరోగ్యకరమైన మొక్కలను నాటతామని తెలిపారు.

టార్గెట్ చేయడం సరికాదు

మణుగూరుటౌన్: మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు రక్తపరీక్ష కేంద్రాలను, ఆస్పత్రులను టార్గెట్ చేసి వారి స్వార్థ ప్రయోజనాల కోసం సీజ్ చేయించడం సరికాదని మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడె రవికుమార్ దొర అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైద్యులను టార్గెట్ చేస్తూ రక్తపరీక్ష కేంద్రాలను సీజ్ చేయించడం దారుణమైన చర్య అన్నారు. మారుమూల గ్రామాల్లో ఆస్పత్రులు, రక్తపరీక్ష కేంద్రాలు అంతంత మాత్రమేనని, అలాంటి వాటిని మూసివేసే విధంగా టార్గెట్ చేయడం వల్ల ప్రజలకు నష్టం కలుగుతుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు గురి చేస్తే వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సమావేశంలో పూనెం రమేష్, గనిబోయిన మత్తయ్య, ఇర్ప రవి, పూనెం నాగరాజు ఉన్నారు.

చేయూత..

భద్రాచలం: అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ జర్నలిస్ట్‌కు భద్రాచలంకు చెందిన చేతనా మీ సేవా నిర్వాహకులు భూక్యా రంజిత్‌నాయక్ బియ్యం అందజేశారు. భద్రాచలంలో జర్నలిస్టుగా, మెకానిక్‌గా పనిచేసిన కోడిరెక్కల శేఖర్ ఓ ప్రమాదలో గాయపడగా కుటుంబం నడిచే పరిస్థితుల లేక ఇబ్బంది పడుతున్నారు. ఈమేరకు ఆయనకు రంజిత్ 50 కేజీల బియ్యం, నిత్యావసర సామాగ్రిని బుధవారం అందజేశారు. ఫొటోగ్రాఫర్ షరీఫ్, కందుల రాము, మథర్‌థెరిస్సా ట్రస్టు నిర్వాహకులు కొప్పుల మురళి పాల్గొన్నారు.

వెండి పాత్ర బహూకరణ

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ సాయినగర్ ప్రాంతంలో ఉన్న షిరిడి సాయిబాబాకి మణుగూరు మరయోధుడు బొలిశెట్టి నరసింహయ్య -రాములమ్మల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుడు కటకం సతీష్‌కుమార్ వెండి కిరీటాన్ని బుధవారం ఆలయ గుమస్తా వెంకన్న, అర్చకుడు పవన్‌కుమార్ వర్మలు బహూకరించారు.

ముంపు శాశ్వత పరిష్కారానికి కృషి


మణుగూరుటౌన్: రామానుజవరంలో దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: గోదావరి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పినపాక శాసన సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. బూర్గంపాడులోని అంబేడ్కర్ కాలనీ, కొల్లుచెరువు ఏరియా, వీరబ్రహ్మం గుడి ఏరియాలలోని వరద ముంపు ఇళ్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపు బాధితులు తమ గోడును ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతిఏటా గోదావరి వరదలతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. వరద ముంపు సమస్య నుంచి బూర్గంపాడు మండలాన్ని కాపాడేందుకు శాశ్వత పరిష్కార మార్గాలను ఆలోచిస్తున్నామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి కరకట్టల నిర్మాణాల ప్రతిపాదనలను అందించామన్నారు. బూర్గంపాడు మండలంలోని వరద ముంపు ప్రాంతాలలోని ఇళ్లను మెరక ప్రాంతాలకు తరలించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ముంపు ప్రాంతాల వాసులకు మెరక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మందా నాగరాజు, భజన సతీష్, భజన ప్రసాద్, బర్ల నాగమణి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మణుగూరుటౌన్: గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు ఎగువ నుంచి వస్తున్న వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సాయంత్రం రామానుజవరం పంచాయతీలోని కొండాయిగూడెం గ్రామంలో పర్యటించి గోదావరి ఉధృతిని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగువ నుంచి వరద ఉధృతం అవటం నేపథ్యంలో జాలరులు గోదావరిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరివాహక ప్రాంతాల ప్రజలు ఎగువ ప్రాంతాలకు వెళ్లాలని చాపల వేటను నిరోధించాలని సూచించారు. అదేవిధంగా ఇటీవల వచ్చిన భారీ వర్షం నేపథ్యంలో రామానుజవరంలో ఇల్లు కూలి నిరాశ్రయులైన బాలిని భద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి ముంపునకు గురైన తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన సోంబోయిన బిక్షం కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందించారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కంటి తుడుపు చర్యలు సరికాదు


మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం: వరదల్లో వాగుల్లో కొట్టుకుపోయి మృతి చెందిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలనుకునే కంటి తుడుపు చర్య సరికాదని, మృతులకు కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో బుధవారం రేగా కాంతారావు పర్యటించారు. తుమ్మలచెరువు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మలకు ఆర్థిక సాయం అందజేశారు. వెంకటాపురం గ్రామంలో ఇటీవల వరదలకు వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన కల్లూరి నీలమయ్య, తాటి ఆదెమ్మ కుటుంబాలను పరామర్శించి పార్టీ పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందజేశారు. గొందిగూడెంలో ఇసుకవాగులో కొట్టుకుపోయిన ఆటో యజమానులను పరామర్శించి పార్టీ పక్షాన ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇసుకవాగు వంతెనను రేగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇసుకవాగు వంతెన పనులు అర్ధాంతరంగా నిలిపివేశారని, లోతువాగు వంతెన నిధులు రద్దు చేశారన్నారు. తక్షణమే పనులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మేడవరపు సుధీర్, భూక్యా చందూలాల్, బండ్ల సంధ్యారాణి, మడకం సాధు, పర్శిక సూరిబాబు, కలేటి నరసింహారావు, తాటి పూజిత, బొర్రా శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

దుమ్ముగూడెం: మండలంలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 16మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీఓ బద్ది రామకృష్ణ, ఆర్ఐలు లక్ష్మయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

ములకలపల్లి: మండలపరిధలోని రామచంద్రాపురం జీపీకి చెందిన ఇరువురు లబ్దిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అల్లూరి కనకరాజు, బొమ్మకంటి సైదమ్మలకు బుధవారం రామచంద్రాపురం గ్రామంలో ఆయన చెక్కులను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ సున్నం సుధాకర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు అచ్చెన వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జుబ్బూరి అక్కులు, ఖాదర్ బాబా, రాంబాబు, చెన్న, శ్రీను, వెంకటేశ్వరరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

మణుగూరురూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కూనవరం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారులు కొమరం లక్ష్మణ్‌రావు, చటర్జీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని రైతుల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు ఏం చేయాలో తెలియక ఆవేదన చెందుతున్నారన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను సర్వే చేసి రైతులకు తక్షణమే పరిహారం అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పుతల రామారావు, రైతులు వంక సూరయ్య, గుగులోత్ హటియా, కంగాల రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి..

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లో భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం భద్రాచలం డివిజన్ నాయకుడు గొంది ముయ్యన్న బుధవారం ఓ ప్రకటనలో కోరారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి, కంది, మిరప, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు దెబ్బతిని రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టం సర్వే జరిపించి పరిహారం చెల్లించాలని, వరదలతో మృతి చెందిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడు ముసలి సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పీఎం జన్‌ధన్ శిబిరాలు


కొండరెడ్లకు కుల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న అధికారులు

అశ్వారావుపేటరూరల్: పీఎం జన్‌ధన్ పథకంలో భాగంగా కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలు బుధవారంతో ముగిశాయి. మండలంలోని సుద్దగోతులగూడెం గ్రామంలో నిర్వహించిన ముగింపు శిబిరంలో కొండరెడ్లకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. పీఎం జన్‌ధన్ పథకంలో భాగంగా అశ్వారావుపేట మండలంలోని నడిమి రెడ్డిగూడెం, గోగులపూడి, గాండ్లగూడెం, తిరుమల కుంట, రెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం, బండారిగుంపు గ్రామాల్లో ఈ శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆయా శిబిరాల్లో 561 మంది కొండరెడ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు, 321 మందికి బ్యాంక్ ఖాతాలు, 212 మందికి ఆధార్ కార్డులు, 117 మందికి ఉపాధి హామీ జాబ్‌కార్డులను అందజేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్, వైద్యాధికారి డాక్టర్ రాందాస్ నాయక్, ఆర్ఐ పద్మావతి, కార్యదర్శి సబిత, సిబ్బంది పాల్గొన్నారు.